
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 243 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 13-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## - ప్రజల ఓట్లతో పనిలేకుండా గెలిచే ప్రయత్నం - గూఢచర్యమే కేసీఆర్‌ను ముంచింది - మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 12 (వన్‌నేషన్):** ఇన్నాళ్లు మహాత్మాగాంధీని హత్య చేసిన గాడ్సేను ఆదర్శంగా తీసుకున్న బీజేపీ ఇప్పుడు ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌ను ఆదర్శంగా తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఓట్లు వేయకపోయినా అక్రమ పద్ధతులతో ఎన్నికల్లో విజయాలు సాధిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను అక్రమంగా తిరస్కరించడం ద్వారా బీజేపీ దేశ ప్రజాస్వామ్యానికి, మహిళలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని మండిపడ్డారు. గాంధేయవాది అయిన మీనాక్షిని రాజ్యసభలో అడుగు పెట్టకుండా చేయడం ద్వారా దేశంలో గాంధేయ సిద్ధాంతాన్ని అంతం చేయాలని కంకణం కట్టుకొని బీజేపీ, ఆర్ఎస్ఎస్ పని చేస్తున్నాయని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాలరాస్తూ, ప్రతిపక్షాలను అణచివేయడమే లక్ష్యంగా బీజేపీ పాలన కొనసాగుతోందన్నారు. ఓటు చోరీ నుంచి సీటు చోరీ వరకు బీజేపీ దిగజారిందని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని తన అధికార నివాసంలో ముఖ్యమంత్రి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఉత్తర కొరియాలో కూడా పేరుకు ఎన్నికలు ఉంటాయని, ప్రజలంతా ఓటేస్తారని, పోలింగ్ బూత్‌లో కిమ్ పార్టీకి సంబంధించిన బటన్ మాత్రమే ఉంటుందని తెలిపారు.

## - పెత్తందార్లం కాదు.. ప్రజా సేవకులం - తిరుపతి విజయోత్సవ సభలో సీఎం చంద్రబాబు - జిల్లా, నియోజకవర్గాల స్థాయుల్లోనూ సభలు నిర్వహించాలని పిలుపు




**తిరుపతి, జూన్ 12 (వన్‌నేషన్):** రాష్ట్రానికి తాము పెత్తందారులం కాదని, ప్రజా సేవకులమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి పాలన రెండేళ్ల విజయోత్సవంతో ప్రజాసేవకు పునరంకితమవుతున్నామని భావోద్వేగంతో ప్రకటించారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి నగర శివారులో దామినేడు సమీపంలో 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరిట నిర్వహించిన బహిరంగ సభను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం భారీ సంఖ్యలో హాజరైన కూటమి పార్టీల శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటుంటే.. గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. వైసీపీ నేతలకు అభివృద్ధిపరంగా ఒక లక్ష్యం, విజన్ అంటూ ఏదీ లేదని.. వారికున్నదల్లా విషపూరిత మనస్తత్వమేనని ధ్వజమెత్తారు. మద్యనిషేధం అమలు చేశాకే ఓట్లు అడుగుతానన్న వ్యక్తి జే బ్రాండ్లతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారని, మహిళల మంగళసూత్రాలను తెంచారని ఆరోపించారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చి.. రద్దు చేయకపోగా వారిని వేధించుకు తిన్నారని గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ అని ఘనంగా ప్రకటించి ఒక్కసారి కూడా నోటిఫికేషన్ జారీ చేయలేదని, అమరావతిపై ఊసరవెల్లి రాజకీయాలు చేశారని.. ఇపుడు మావిగన్ అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అది మావిగనో లేక వాటికనో అని ఎద్దేవాచేశారు. అమరావతిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు గత ఎన్నికల్లో ప్రజలు విజ్ఞత ప్రదర్శించారని కొనియాడారు. 57 శాతం ఓటు షేర్‌తో, 90 శాతం సీట్లు ఇచ్చి కూటమిని గెలిపించిన ఘనత వారిదేనన్నారు. పాలనను గాడిలో పెట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా కీలక అంశాల్లో అండగా నిలిచిందన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీని ఈ సందర్భంగా అభినందించారు. రెండేళ్ల కిందట ఇదే రోజు ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి 'ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం.. రాష్ట్రాన్ని కాపాడదాం' అని పిలుపిచ్చాం. దానికి స్పందించిన ప్రజలు కూటమికి ఘన విజయాన్ని కట్టబెట్టారు. 2014లో రాష్ట్రాన్ని విభజన కష్టాలు చుట్టుముట్టాయి. 2019-24 మధ్య వైసీపీ పాలనతో రాష్ట్రంలో విధ్వంసం నెలకొంది. అన్ని రంగాల్లో సంక్షోభం.. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి.




## - ఇరాన్‌తో ఈ వారాంతంలో శాంతి ఒప్పందం - హోర్ముజ్‌ను ఇరాన్ 60 రోజులు తెరుస్తుంది - రెండో దఫాలో ఇరాన్ యురేనియంపై చర్చిస్తాం - ట్రంప్ ప్రకటనతో 90 డాలర్ల దిగువకు క్రూడ్ - కొనుగోళ్ల జోష్‌తో సెన్సెక్స్ 1695 పాయింట్లు అప్

**వాషింగ్టన్, జూన్ 12:** ఇరాన్‌తో యుద్ధాన్ని విరమిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ దేశంతో తాత్కాలిక శాంతి ఒప్పందానికి ముసాయిదా సిద్ధమైందని చెప్పారు. గురువారం (స్థానిక కాలమానం) ఆయన ఓవల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ వారాంతంలో రెండు దేశాల మధ్య యూరప్‌లో కాల్పుల విరమణ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని తెలిపారు. ఈ ఒప్పందంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంతకం చేస్తారని వెల్లడించారు. ఆయనతోపాటు అమెరికా అధ్యక్ష కార్యాలయం ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ కూడా వెళ్తారని పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పంద కార్యక్రమం ఏ దేశంలో జరుగుతుందో వెల్లడించలేదు. అలబామాలో జరిగిన టెలీ ర్యాలీలో కూడా ట్రంప్ యుద్ధ విరమణ గురించి మాట్లాడారు. ఇరాన్‌తో మంచి డీల్ కుదిరిందని చెప్పారు. ఒప్పందంపై సంతకాలు చేయగానే హోర్ముజ్ జలసంధిని వాణిజ్య నౌకల రాకపోకల కోసం ఇరాన్ తెరుస్తుందని తెలిపారు. 60 రోజులపాటు ఈ ఒప్పందం అమల్లో ఉంటుందని.. అంతకాలం హోర్ముజ్ తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ 60 రోజుల్లో ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలు జరుగుతాయని వెల్లడించారు. అణ్వాయుధాలను ఎప్పటికీ తయారు చేయబోనని ఇరాన్ హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై విమర్శలు గుప్పించారు. శాంతి ఒప్పంద ముసాయిదా పత్రాన్ని ఇరాన్ నాయకత్వం కుట్రపూరితంగా లీక్ చేసిందని ఆరోపించారు.

# వాన, ఈదురు గాలుల బీభత్సం

## - ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దంచికొట్టిన వర్షం.. యాదాద్రి కొండపై కదిలిన షెడ్డు హ్యాంగర్లు - సూర్యాపేట జిల్లాలో విద్యుత్ శాఖకు రూ.80లక్షల నష్టం



**నల్లగొండ, జూన్ 12 (వన్‌నేషన్):** ఉమ్మడి నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. గురువారం అర్ధరాత్రి, శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ శుక్రవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టపై కూడా వర్షం బీభత్సం సృష్టించింది. శుక్రవారం సాయంత్రం 6గంటల సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో భక్తులు ఉరుకులు, పరుగులు పెట్టారు. గాలి దుమారానికి కొండపై ఉన్న ఐదు తాత్కాలిక దుకాణాల టెంట్లు లేచిపోయాయి. అలాగే, జర్మన్ ఫ్యాబ్రిక్ హ్యాంగర్స్‌తో ఏర్పాటు చేసిన షెడ్డు బేస్‌కు బిగించిన సుమారు 8 స్టీల్ పిల్లర్లు పైకి లేచాయి. తూర్పు వీధిలోని ఎల్ఈడీ స్క్రీన్ షార్ట్ సర్క్యూట్‌కు గురై అందులో నుంచి పొగలు చెలరేగాయి.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**- మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల పథకాల పురోగతిపై కమిషనర్ సమీక్ష**



**హైదరాబాద్, జూన్ 12 (వన్‌నేషన్):** సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ పునరావాసం, పునర్‌ఉపాధి మరియు భూసేకరణ




(R&R & LA) కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు విచ్చేసిన కమిషనర్ శ్రీ కె. శివకుమార్ నాయుడుకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అనంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) సునీల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ం

# ముగిసిన సైబరాబాద్ ప్రెస్ & పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్-2026

**- అద్భుత విజయాన్ని సాధించిన పోలీస్ హంటర్స్ జట్టు - 92 పరుగులు, 2 వికెట్లతో అద్వైత్ ఆల్‌రౌండ్ షో.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు - 180 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నరేష్**




**సైబరాబాద్, జూన్ 12 (వన్ నేషన్):** సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సైబరాబాద్ ప్రెస్ ఢ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్--2026 ఈ రోజు విజయవంతంగా ముగిసింది. పోలీసు సిబ్బంది మీడియా ప్రతినిధుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు.



టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ హంటర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పోలీస్ హంటర్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో 224 పరుగులు చేసింది. జట్టు తరఫున అద్వైత్ దూకుడైన బ్యాటింగ్‌తో 92 పరుగులు సాధించి జట్టు భారీ స్కోరు నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన క్రైమ్ వారియర్స్ జట్టు పోలీస్ హంటర్స్ బౌలర్ల ధాటికి 73 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో పోలీస్ హంటర్స్ జట్టు ఘన విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన అద్వైత్ 92 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు కూడా తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. టోర్నమెంట్ మొత్తం 180 పరుగులు సాధించిన పోలీస్ హంటర్స్ ప్లేయర్ నరేష్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత అవార్డులు అందజేసి అభినందించారు. క్రీడా స్ఫూర్తితో పాల్గొన్న అన్ని జట్లను ప్రశంసించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., మాట్లాడుతూ పోలీసు శాఖ ఉద్యోగం అయినా, మీడియా ఉద్యోగం అయినా నిరంతర ఒత్తిడితో కూడుకున్నవేనని, రాత్రి వేళల్లో కూడా విధుల నిర్వర్తిస్తూ ఉంటారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో పనిచేస్తున్న రెండు వర్గాల మధ్య పరస్పర అవగాహన, స్నేహపూర్వక వాతావరణం మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఈ ప్రెస్ ఢ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్‌ను నిర్వహించామని తెలిపారు. మూడు రోజుల పాటు సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 10 జట్లతో నిర్వహించిన ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సహకరించిన ప్రతి ఒక్కరినీ హృదయపూర్వకంగా అభినందించారు. మీడియా ప్రతినిధుల కోరిక మేరకే ఈ క్రికెట్ లీగ్‌ను నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ బ్యాడ్మింటన్ వంటి ఇతర క్రీడా పోటీలను కూడా నిర్వహిస్తామని సీపీ తెలిపారు. పోలీసు--మీడియా సంబంధాలను మరింత బలోపేతం చేసే వేదికగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ డా. ఎం. రమేష్‌తో పాటు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీలు హనుమంతరావు, షమీర్, ఆర్‌ఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

**ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 12 (వన్‌నేషన్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసిపరిశీలించిన ౹ాజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా౹ాజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని ౹ాజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని , రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని ౹ాజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను PAC చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని రోడ్డుల విస్తరణ పనులు పై అధికారు లకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని PAC చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది. ట్రాఫిక్ సమస్య నివారణకై, నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని౹ాజ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ౹ాజ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ౹ాజ చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవం తమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని PAC చైర్మన్ గాంధీ. పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలోని కటాక్ష సిల్క్స్ లో అన్ని రకాలైన చీరలు లభ్యం






**వనస్థలిపురం/ వన్ నేషన్ :** వనస్థలిపురం గణేష్ టెంపుల్ సమీపంలో పోలీస్ స్టేషన్ పక్కన గల కటాక్ష సిల్క్స్ లో అన్ని రకాలైన చీరలు ఎంతో క్వాలిటీ తో రీజనబుల్ రేట్ల లో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన చీరలు లభిస్తున్నాయని అన్నారు. అన్ని రకాలైన పట్టు చీరలు, హై ఫ్యాన్సీ, లోఫ్యాన్సీ, డైలీ వేర్ సారీస్, పెట్టుబడి శారీస్, అన్ని రకాలైన కాటన్ సారీస్, బ్రైడల్ సారీస్, బ్రైడల్ లో ఏ విధంగా సారీస్ ఉంటాయో ఆ విధంగా సెమీలో కూడా మంచి క్వాలిటీతో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. 350 నుండి లక్ష రూపాయల వరకు సారి లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవన్నీ కూడా దేశంలోని ప్రముఖ సారీస్ మ్యానుఫ్యాక్చర్స్ నుండి వస్తాయని అన్నారు. బల్క్ లో కొనాలంటే మంచి డిస్కౌంట్తో మా దగ్గర సారీస్ లభిస్తాయని అన్నారు. బయట ఎక్కడ మార్కెట్లోని స్టోర్లలో రాని చీరలు మొదటిగా మా దగ్గరకే వస్తాయని అన్నారు. దొరకని చీర అనేది ఇక్కడ ఏదీ లేదని ప్రతి ఒక్కటి దొరుకుతుందన్నారు. పెట్టిన సంవత్సరంలోపే ఎంతో విశేషా ప్రజాఆదరణ మాపై లభిస్తుందని తెలియజేశారు. కావున మహిళామణులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9059598999 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# గ్లోబల్ ఐకాన్ 2026 అవార్డు అందుకున్న కర్క నాగరాజు

**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 12 (వన్‌నేషన్):** కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి , పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మికమైన గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకున్నారు. గోవా రాజధాని పంజిం కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును , ప్రశంసా పత్రాన్ని గోవా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి సుభాష్ పాల్ దేశాయ్ మరియు శ్రీలంక మిస్ ఎర్త్ వియానా పీటర్స్ చేతుల మీదుగా అందుకున్నారు. సోషల్ సర్వీస్ & ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తనకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి అనేలిప్ గ్రూప్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. శుక్రవారం నాకు చాలా గర్వంగా మరియు భావోద్వేగంగా ఉంది. గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. అవార్డ్ అందుకోవడం నాకు చాలా




గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది.

సామాజిక సేవ ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు , నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం , నమ్మకం నా గొప్ప బలం. నా ప్రయత్నాలను గుర్తించి నందుకు గ్లోబల్ ఐకాన్ అవార్డు నిర్వాహకులు అయిన అనేలిప్ గ్రూప్ వారికి కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి , సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.

# మల్కాజిగిరి కమిషనరేట్ నూతన భవన నిర్మాణ పను ల పరిశీలన

## వేగవంతంగా పూర్తి చేయాలని సీపీ సుమతి ఆదేశాలు

**మేడిపల్లి / జూన్ 2 / వన్ నేషన్ :** మల్కాజి గిరి పోలీస్ కమిషనరేట్ పరిధి లో నిర్మాణంలో ఉన్న నూతన కమిషనరేట్ భవన పనులను పోలీస్ కమిషనర్ బి. సుమతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన ఆమె, సంబంధిత అధికారు లు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టారు.ప్రస్తుతం కొనసాగు తున్న నిర్మాణ పనుల స్థితి గ తులు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, నిర్మాణ నాణ్యత, పూర్తి చేయాల్సిన గడువు తదితర



విషయాలపై అధికా రులను అడిగి తెలుసుకున్నా రు. భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీ త గడువులోగా పూర్తి చేయా లని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పూర్తి స్థాయిపై సమగ్ర నివేదిక అందించాలని సూచించిన సీపీ, ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం త్వరగా అందుబాటు లోకి రావడం అత్యంత అవ సరమని పేర్కొన్నారు. నిర్మా ణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, అడ్మి న్ డీసీపీ ఇందిరా, విద్యుత్ శాఖ ఏడీ, నీటిపారుదల శాఖ డీఈ, ఇతర ఉన్నతాధికారు లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సీఐలు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యం బానిస కాదు

పుస్తకాలు పట్టాల్సిన చేతుల్లో
బరువైన ఇటుకల మోత ఎందుకు?
ఆడుకోవాల్సిన ఆ వయసులో
చాయి కప్పుల మోత ఎందుకు?
పెన్సిల్ పెన్ను పట్టాల్సిన చేతులు
తట్ట, పారా చేత పడుతున్నారు..!
పుస్తకపు పేజీలు తాకాల్సిన వయసు
పొగమంచు ఫ్యాక్టరీల్లో కరిగిపోతున్నారు..!
పిల్లల చెమట మీద కట్టిన భవిష్యత్,
ఎప్పటికీ నిజమైన అభివృద్ధి కాలేదు..!
కన్నీటి చుక్కలు చెమటగా మారి
చిన్న వయసు మంటల్లో కాలిపోతుంటే
మనం ఎందుకు ప్రతిఘటించడం లేదు..!
బాల్యాన్ని కాపాడుదాం -- బాల
కార్మికత్వాన్ని నిర్మూలిద్దాం.

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218.**



# ఎమ్మిగనూరులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్ & ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహణ

**ఎమ్మిగనూరు జూన్ 12 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని కర్ణి కళ్యాణ మండపంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్ & ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ





కార్యక్రమంలో అన్ని క్లస్టర్లు,యూనిట్లు,బూత్ కన్వీనర్లు,గ్రామ/వార్డు కమిటీలు,మండల పట్టణ కమిటీ సభ్యులకు బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర,బాధ్యతలు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ఓటర్ల కుటుంబ వృక్షం ఆధారంగా మ్యాపింగ్,ఎన్యూమరేషన్ ఫారమ్ నింపే విధానం,ఓటరు వివరాల పరిశీలన,ఎస్ఐఆర్ అప్లోడింగ్ మై టీడీపీ యాప్ ద్వారా వెరిఫికేషన్ ప్రక్రియలపై సవివరంగా శిక్షణ అందించారు.అనంతరం కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ క్లస్టర్లు,యూనిట్లు,బూత్ కన్వీనర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శక పుస్తకాలను పంపిణీ చేశారు.ఓటరు జాబితాల్లో పారదర్శకత,ఖచ్చితత్వం మరియు ప్రతి అర్హుడైన ఓటరు నమోదు లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ వినయ్,క్లస్టర్లు,యూనిట్లు,బూత్ కన్వీనర్లు,గ్రామ/వార్డు కమిటీలు,మండల పట్టణ కమిటీలు,జిల్లా కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనెగండ్ల మండలంలోని జీనియస్ గ్లోబల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి!

## - ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మధు సుధన్ కి వినతి..!

**గోనెగండ్ల, జూన్ 13 (వన్ నేషన్):** గోనెగండ్ల మండలలోని జీనియస్ గ్లోబల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలనీ రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు జిల్లా కార్యదర్శి పందు ఆర్వైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయుడు



మాట్లాడుతూ ఆ పాఠశాలలో సరైన మౌలిక వసతులు కల్పించకుండా పిల్లల తల్లి తండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా వున్నా చోటనే 8,9వ తరగతూ ల గధులను పెంచుతూ పర్మిషన్ లేకుండా వల్ల ఇస్తానుసారంగా పాఠశాల నడుపుతూ అదేవిధంగా పాఠశాల ప్రక్కన పెట్రోల్ బాంక్ అనుకోని వుంది ఇ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని లేదంటే ముందు ముందు పెద్ద ఎత్తున ఉద్యమిస్తాశీ ఈ కార్యక్రమం లో భాస్కర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎండి ఆసిఫ్ అలి జన్మదిన వేడుకలు





**కద్తాల్, జూన్ 13 (వన్ నేషన్):** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఎండి ఆసిఫ్ అలి అన్న గారి జన్మదిన వేడుకలు కద్తాల్ మండల కేంద్రంలో ఘనంగా అభిమానుల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ గారు, రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేంద గారు, ఐఐజ అధికార ప్రతినిధి గూడూర్ శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు వివిధ గ్రామాల సర్పంచులు బిక్షపతి, చీపునుంతల సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, మహేందర్ గౌడ్, బాలరాజ్, ఉటు మహేందర్ లు ఉప సర్పంచూలు యాదగిరి రెడీ,దళపతి గౌడ్,మాజీ సర్పంచులు తాజా మాజీ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు రేవంత్ మిత్రమండలి సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59.
Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onena-

# దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనం లీజు నిజం కాకపోతే శ్వేత పత్రం విడుదల చేయండి

## - కురుమ ప్యానల్ -2 సభ్యుల డిమాండ్





**హైదరాబాద్, జూన్ 12 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం 15/1951 ఎన్నికలు జరుగుతున్న వేళ పానల్ -2 కార్యవర్గ సభ్యులపై ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, క్యామ మల్లేశం వారి కార్యవర్గ సభ్యులు బురద చల్లడాన్ని శ్రీనాథ్ కురుమ, కరికే సత్యానారాయణ, మాదారం కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చిల్లర మల్లర రాజకీయాలు మానుకొని కోకాపేటలోని దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనం లీజు విషయం నిజం కాకపోతే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సోమాజిగూడ, ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కురుమ సంఘంలో ఎందరో నాయకులు ఎన్నో సంవత్సరాలుగా నిజాయితీగా సేవలందిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ట్రస్ట్ మెంబర్గా ఎన్నుకోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎగ్గే మల్లేశం చుట్టే తిరుగుతూ ఆయన మాటలు నమ్మి కురుమ సంఘం సభ్యులను మోసం చేస్తున్నాడని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్యానల్- 2 తరపున రంగారెడ్డి జిల్లా కురుమ యువత సంఘం అధ్యక్షులుగా కుండే రాజేష్, ప్రధాన కార్యదర్శి శివానంద్ కవేతి, ఉపాధ్యక్షులుగా శంకర్ వల్ల,శంకర్ రిత్విక్,భార్గవ్, కోశాధికారి భోజన రవిలను ఎన్నుకున్నామని ప్రకటించారు.కార్యక్రమంలో సీనియర్ కురుమ నాయకులు చిలంపల్లి సురేష్, అడిగే సంతోష్, కరికే సాయి, రమేష్, క్రరి వెంకటయ్య, అయిలేష్, పోచయ్య, నరసింహ, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ క్లిక్ పై కేసును కొట్టివేయడం హర్షణీయం

## ఇది జర్నలిస్టులకు నైతిక విజయమన్న ఐజేయూ

**విజయవాడ/ చండీఘర్/ హైద్రాబాద్, జూన్ 12 (వన్‌నేషన్):** న్యూస్ క్లిక్ పోర్టల్ పైనా, ఆ సంస్థ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ పైన డిల్లీ పోలీస్ శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్. ను , అనంతరం ఇ.డి. పెట్టిన కేసును కొట్టివేస్తూ డిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ శుక్రవారం విడుదల చేసిన ఒక మీడియా ప్రకటనలో స్వాగతించింది. ఈ తీర్పు దేశంలో మీడియా స్వేచ్ఛను కోరుకునే వారికి ఒక నైతిక విజయమని, స్వతంత్ర గొంతులను, విమర్శనాత్మక జర్నలిజాన్ని అణచివేయడానికి ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలకు ఒక చెంప పెట్టు అని ఐజేయూ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్మూ, సెక్రెటరీ జనరల్ డి.సోమసుందర్, ఉపాధ్యక్షుడు వై.నరేందర్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాన మీడియా సంస్థలు కార్పొరేట్ ప్రయోజనాల కోసం, రాజకీయ ప్రాపగాండా కోసం పనిచేస్తున్న నేపథ్యంలో న్యూస్ క్లిక్ ప్రజల వాణిని గట్టిగా వినిపించడానికి కృషి చేసిందని, న్యూఢిల్లీలో జరిగిన రైతుల ఉద్యమాన్ని నిరంతరాయంగా రిపోర్ట్ చేసి అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించిందని , దాంతో పాలకవర్గం న్యూస్ క్లిక్ గొంతును అణచి వేయడానికి తప్పుడు అభియోగాలతో కేసులు నమోదు చేయించిందని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆ ప్రకటన లో గుర్తు చేసింది. న్యూస్ క్లిక్ ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పురకాయస్థపై ప్రభుత్వం ఉపా వంటి క్రూరమైన చట్టాన్ని మోపి అరెస్టు చేసి, జైలు పాలు చేసిందని, పలువురు జర్నలిస్టులను అన్యాయంగా అరెస్ట్ చేసి వేధించిందనీ, దాంతో న్యూస్ క్లిక్ లో పనిచేసే దాదాపు వందమంది పాత్రికేయులు రోడ్డున పడ్డారని ఐజేయూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కేసులను , అరెస్టులను ఐ.జే.యు. తీవ్రంగా ఖండించి న్యూస్ క్లిక్ కు మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలో ఐజేయూ తనవంతు కృషి చేసిందని ఆ ప్రకటనలో పేర్కొన్నది. డిల్లీ హైకోర్టు తనతీర్పు ద్వారా ఎఫ్.ఐ.ఆర్. ను క్వాష్ చేయడమే కాకుండా ఈ వ్యవహారంలో చట్టాన్ని దుర్వియోగం చేసినట్లు పేర్కొనడం ద్వారా పాలకపక్షానికి గట్టి హెచ్చరిక చేసిందని, ఐజేయూ మీడియా ప్రకటన పేర్కొన్నది. ప్రభుత్వ సంస్థలు స్వతంత్ర జర్నలిస్టులను వేధించడాన్నితక్షణం నిలిపివేయాలని, న్యూస్ క్లిక్ పై నమోదు చేసిన ఇతర అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఐ.జే.యు. ఆ ప్రకటనలో డిమాండ్ చేసింది.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**రవీంద్రభారతి, జూన్ 12 (వన్‌నేషన్):** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హాజరుకాగా, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఈడీ బీనా వహీద్, జోనల్ హెడ్ సుధాకర్ మరియు వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు వివిధ భాషల్లో రూపొందించిన ఒక ప్రత్యేక బ్రోచర్‌ను హైదరాబాద్ సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ శ్రీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. ప్రతి బ్యాంకు ఉద్యోగి కూడా సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. తాము ప్రజల సొమ్ముకు రక్షకులమనే బాధ్యతను ఎట్టిపరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని బ్యాంకు సిబ్బందికి గుర్తుచేశారు.

సైబర్ నేరాలను అరికట్టడం అనేది కేవలం పోలీసుల బాధ్యతే కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ప్రతి బ్యాంకు ఉద్యోగి తమ బ్రాంచ్‌లో 'జీరో మ్యూల్ అకౌంట్ ఛాలెంజ్', 'సేఫ్ కస్టమర్ ఛాలెంజ్'లను ఖచ్చితంగా పాటించాలని కోరారు.

తమ బ్రాంచ్ కస్టమర్లలో ఒక్కరు కూడా సైబర్ నేరాల బారిన పడకూడదనే విషయాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' ద్వారా సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకున్నామని, అయితే ఆయా కేసుల దర్యాప్తులో చాలా మంది బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాలపై కనీస అవగాహన లేదని తేలిందని గుర్తుచేశారు.

కొత్తగా బ్యాంక్ ఖాతాలు తెరవడంలో చూపిస్తున్న శ్రద్ధను, సైబర్ నేరాల బాధితుల విషయంలో చూపించడం లేదన్నారు. కనీసం ఒక్క సైబర్ బాధితుడు కూడా లేని బ్రాంచ్ ఉద్యోగులను గుర్తించి, వారికి పురస్కారాలు అందించి ప్రోత్సహించాలని సూచించారు. కేవలం వ్యాపార లక్ష్యాలను (టార్గెట్లను) మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**కొత్తపేట; జూన్, 12 (వన్ నేషన్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగ్ అధ్యక్షురాలు లెంకలపల్లి మంజుల రాజు ఆధ్వర్యంలో కొత్తపేటలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సామూహిక లలితాదేవి పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, వాసవీమాత గోష్టి సేవ వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. లోకక్షేమం, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, సమాజంలో సామరస్యం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికత, నైతిక విలువలు, సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. వైశ్య సమాజ ఐక్యతతో పాటు యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఐవిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో 45 మంది అయ్యగార్లను ఘనంగా సత్కరించి వాయిదాలు అందజేశారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వచ్చిన మహిళలకు ప్రత్యేక పూజలు అందుకున్న కుబేర నాణెం బహుమతిగా అందజేశారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కక్కిరాల రమేష్ సుజన, ఐవిఎఫ్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, ముస్తాల సత్తయ్య, పబ్బ చంద్రశేఖర్, కట్ట రవికుమార్ గుప్త, కటకం శ్రీనివాస్, నరేశ్, ప్రవీణ్, నవీన్, బెల్లె రవికుమార్, సంబుపాడు సప్త, బోనగిరి శ్రీనివాస్, చింతల రాజవకాంత్, మణిమాల, నలిని, అర్చన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం..

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..



**కర్నూలు, జూన్ 13 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** "ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శుక్రవారం ఒక్క నెల-ఒక నియో జకవర్గం-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గం మొదటి పర్యటన కు సంబంధించి తుగ్గలి మండలం సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం,రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా 'ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు" నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్కువ శాతం సమస్యలు రెవెన్యూ సమస్యలే ఉంటున్నాయన్నారు.వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.అప్పటికప్పుడు పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఒకవేళ వీలు కాకపోతే,ఆ సమస్య ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టంగా తెలియజేస్తామన్నారు. ఏ ఏ సమస్యలు పరిష్కరించ బడ్డాయి, ఏవి పురోగతి లో ఉన్నాయనే వివరాలను కూడా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తు స్థితి,తీసుకున్న చర్యలను సులభంగా తెలుసుకునే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు..రోడ్లు, కాలువలు,పెన్షన్,తదితర సమస్యల పై ప్రజలు అర్జీలు ఇస్తున్నారని,వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించి, ఆయా శాఖల అధికారులకు అందచేస్తూ, అర్జీలను వేగవంతంగా,నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో ఓబులేసు,డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి,జిల్లా,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు..



న్యూఢిల్లీ జూన్ 12 (వన్ నేషన్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం న్యూఢిల్లీలోమర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల గురించి చర్చించారు